

# గాంధారి

పవని నిర్మలప్రభావతి

“ఈరోజు హైద్రాబాదు నుంచీ, రాలొచ్చాయి జయా!” గది
విజయవాడనుంచీ రెండుత్త గుమ్మంలో అడుగెడుతూ

అంటూన్న భర్త మాటలకు, కుట్టుమిషన్ ముందు కూర్చుని, గౌనుమీద ఎంబ్రాయిడరీచేస్తున్న జయమ్మ తలెత్తి చూసింది. "విశేషా లేమిటి?" అన్నట్లు కళ్లెగరేసింది

విజయవాడలో మీ తమ్ముడి పెళ్ళి ముహూర్తం పెట్టుకున్నారుట. నిన్నూ, నన్నూ త్వరగా బయల్దేరి రమ్మనమని, మీ నాన్నగారు, అమ్మ, అన్నయ్య, వదిన ఒకే కవరులో నీకూ, నాకూ తలకో పేజీ వ్రాసేశారు!" నవ్వుతూ అన్నాడు గోపాలరావు.

"ఊహూఁ! రెండు రోజులు ముందుగా వెడితే చాలులెండి. మా అక్కయ్యలూ, చెల్లాయీ ఎలాగూ ముందుగా వస్తారు. మిమ్మల్నిక్కడ ఇబ్బందిపెట్టి, నే వెళ్ళి మాత్రం చేసేదేముంది? మరా రెండో ఉత్తరం?" అంది జయలక్ష్మి, గౌను జాగ్రత్తగా మడిచి మిషన్ డ్రాయర్లోపెట్టి మిషన్‌మీద డోమ్ వేస్తూ.

"హైద్రాబాద్‌లో వున్న నా స్నేహితుడు రామారావుకు, అనాధ శరణాలయంలోని ఓ బిడ్డను తెచ్చుకుని మనం పెంచుకొనే విషయంలో, ఆ అనాధ శరణాలయం అధికారులతో మాట్లాడి, వారి నిబంధనలేమిటో వ్రాయమని వారంరోజుల క్రితం ఉత్తరం వ్రాశాను. అతడా వివరాలన్నీ వ్రాశాడు. ఓ పది రోజుల్లో వచ్చి, మనకు నచ్చిన బిడ్డను తీసికెళ్ళచ్చని వ్రాశాడు.

"ఊహూఁ! ఎలాగూ విజయవాడ పెళ్ళికి వెడుతున్నాంగదా? అటునుంచటు వెళ్ళవద్దాంలెండి, మీకు వీలైతే!" అంది వంటింటికేసి నడుస్తూ.

క్షణకాలం గోపాలరావు నివ్వెరపోయాడు. తను చెప్పిన రెండు కబుర్లూ ఆమెలో తనాశించిన ఉత్సాహాన్ని కలుగ చేయలేదు. పైపెచ్చు "చూద్దాంలెండి" అన్న ధోరణిలో నిర్లిప్తంగా వుంది! "భోజనం చేద్దురుగాని రండి!" అంది జయలక్ష్మి లోపల్నుంచి.

డైనింగ్ టేబుల్ ముందు కూర్చుని, మౌనంగా తలవంచుకొని అన్నం కలుపుకుంటున్న ఆమెకేసి చూస్తూ అన్నాడు గోపాలరావు. "ఇంతకూ నీకు ఆడపిల్లని పెంచుకోవాలనుందా, మగపిల్లాణ్నా ?"

ముద్ద నోట్లో పెట్టుకోబోతున్న జయలక్ష్మి మృదువుగా నవ్వింది. "ఇంకా పదిహేను రోజులు పైముందిగా. ఇద్దరం నిదానంగా ఆలోచించుకుందాం. మీరు భోజనం చెయ్యండి. మీకు కాలేజీకి టైము యిపోతుందల్లే వుంది!"

ఇక తరచి తరచి అడిగినా ఆమె ఏమీ చెప్పదని తెలుసు గోపాలరావుకు. మౌనంగా భోజనం ముగించి వెళ్ళిపోయాడు. అయన కారు కదలివెళ్ళాక,

...యి ఎన ఎనుతయిగుతున్న జయలక్ష్మికి, ఎదురింట్లో వుంటున్న బ్యాంకి ఏజంటు ప్రభాకరరావు భార్య రేణుక మాటలు గట్టిగా వినిపించాయి.

"ఆవిడే జయలక్ష్మిగారంటే! ప్రొఫెసర్ గోపాలరావుగారి భార్య. పిల్లల్లేరు పాపం!"

చివ్వున వెనుదిరిగి చూసింది జయలక్ష్మి. రేణుక ప్రక్కవాటాలో కొత్తగా అద్దెకు దిగిన ఎకనమిక్స్ లెక్చరర్ వాసుదేవరావు భార్య పద్మజకు తన పరిచయం చేస్తోందన్నమాట! ఆ చివరి "పాపం!" ఏమిటో బోధపడలేదు జయలక్ష్మికి.

"ప్చ్! అందుకే అదోలా వుంది!" పద్మజ సానుభూతి చూపుతోంది.


"ఎలా వున్నాను?" పెద్దగా అంది జయలక్ష్మి.

అనుకోని ఆ ప్రశ్నకు వాళ్ళిద్దరూ నిర్వీణ్ణులైనారు.

"అబ్బే! ఏంలేదు. మిమ్మల్ని పరిచయం చెయ్యాలనుకున్నా కీవిడ. సాయంత్రం తీరిగ్గా వస్తాం!" అంటూ బెదిరిపోయినట్లు లోపలికి పరుగెత్తింది రేణుక. ఆ పద్మజ కూడా అనుసరించింది.

"ఛీ.... ఛీ.... ఏం మనుషులు!" చిరాకుగా లోపలికి వచ్చింది జయలక్ష్మి. ఇలాటి వారి సానుభూతి అంటే ఆమెకు తగని అసహ్యం. తనకు పిల్లల్లేక పోవడమన్నది. ఎవరినీ బాధించే సమస్యకాదే. ఇదోరకమైన హింసాత్మకమైన ఆనందం! ఎదుటివారిలోని బలహీనతను తెలుసుకుని దానిని పదేపదే గుర్తుచేసి హింసించడం దానికే "సానుభూతి" అని పేరుపెట్టడం ఓ వింత జబ్బు! నిజానికి ఇందాక వాళ్ళిద్దరూ అన్న ఆ "పాపం!" తనక్కాదు. వాళ్ళగురించి, వారిలో జీర్ణించుకు పోయిన "ఆ జబ్బు" గురించీ, తనుకోవలసిన మాట.

మొన్ననో రోజు ఇలాగే ఓ విచిత్రం



Bensons-2141 TEL

జరిగింది. జయలక్ష్మి ఆలోచనలు ఆ మొన్నటి సంఘటనమీదకు మరలాయి.

* * *

శ్రావణ శుక్రవారంనాడు పేరంటాళ్ళతో కళకళలాడి పోతోంది జయలక్ష్మి ఇల్లు. ఆవరణంతా . గేటువరకూ పిల్లల గోలలతో, ఆటలతో మారుమ్రోగిపోతోంది. "పిల్లలెంతమంది జయలక్ష్మి గారూ!" ఎవరో కొత్తావిడ అడిగింది.

మొదట్లో ఈ ప్రశ్న చాలా బాధాకరంగా, భయంకరంగా, అవమానకరంగా తోచేది జయలక్ష్మికి. "లేరు" అని చెప్పేసరికి తలప్రాణం తోకకువచ్చేది.

ఆ వెంటనే రెండో ప్రశ్న వచ్చేస్తుంది. "అసలు పుట్టలేదా? పుట్టి చచ్చిపోయారా?"

"అసలు పుట్టనే లేదు!" అదేదో కేవలం తన తప్పులా చెప్పాలి!

"పాపం!"

"ఇదే అర్థంగాని ముక్క!

"పోనీ... గుంటూరు జనరల్ హాస్పిటల్‌లోనో, వైజాక్ కె. జి. లోనో.... మద్రాస్ జనరల్ హాస్పిటల్లోనో.... ఎగ్జామిన్ చేయించుకోలేకపోయారా? పిల్లలదేమిటి ఈ రోజుల్లో! కావాలంటే పుడతారు. వద్దంటే ఆగుతారు!"

అవి సలహాలు కావు, సానుభూతులు కావు. తన గొడ్రాలితనాన్ని ఎత్తి పొడవటం.... తమ "పిల్లలు కనగల" అతనపు అర్హతను ఎగ్జిబిట్ చేసుకోవటం.... అనిపిస్తుందాసమయంలో జయలక్ష్మికి.

కానీ రాను రాను ఆమెలో ఓ మొండి ధైర్యం వచ్చేసింది. ఏమిటి వీళ్ళందరిలో వున్నతనం? తనలో లేనిదేమిటి? ఒక్క పిల్లలు పుట్టమన్నదే స్త్రీ వ్యక్తిత్వాన్ని ఒరుపులేయగల అర్హత అయితే పందులు కుక్కలు, పిల్లులు....వగైరా జంతువులు ఒకేసారి ఐదారు పిల్లలను కనగల సామర్థ్యం కలిగి వుండటంవల్ల వీరికంటే గొప్పవి!

"పరధ్యాన్నంగా వున్నారా జయలక్ష్మి గారూ! మీ కెంతమంది పిల్లలని....కొత్తగా వచ్చిన సుభద్ర గారడుగుతున్నారు! గట్టిగా పిలుస్తూ అంది వైదేహి. కవలలిద్దరూ చాలా చక్కగా అందంగా, బొద్దుగా వుంటారని ఆ వీధి వారంతా ముద్దు చేస్తుంటారు. అదోగర్వం వైదేహికి! జయలక్ష్మి ఆలోచనలు వదిలి. నవ్వింది "చాలా మంది. లెక్కపెట్టలేదు."

వైదేహితో బాటు సుభద్ర కూడా "షాక్" తిన్నట్లు చూచింది. అంతలోనే అది కప్పి పుచ్చుకుంటూ నవ్వేసింది "పిల్లులూ, కుక్కపిల్లలూ కాదండీ జయలక్ష్మిగారూ! పిల్లలు...."

"అవుననుకోండి. మనుషులకంటే మీరు చెబుతున్న ఆ పిల్లులూ, కుక్కలే

నయం. వాటికెంతో విశ్వాసముంటుంది. మాటలతో వాధించపు ఎమటి వారిని. ఎందుకూ నా పిల్లల సంఖ్య కాదా లది గారు...షుమారు పాతికమందికి పైగానే వున్నారీ రోజు.

వైదేహికి బాగా కోపం వచ్చింది.

"ఈ వీధిలో వున్న పిల్లలందర్నీ లెక్కవేసి చెబుతున్నారు మీరు.

"ఎందుకు కారూ? వాళ్ళంతా నా దగ్గరకు ప్రేమగా వస్తుంటారు. నేనూ వాళ్ళను ప్రేమగానే చూస్తున్నాను. కాకున్నా, బ్రతికుండగానే తలిదండ్రులకు తల కొరివి పెట్టె పిల్లలు పుట్టడంకంటే, ఇలా పిల్లల్లేని తల్లిగా, గొడ్రాలిగా వుండటమే నాకు హాయిగా వుంది. అందుకు నేనెప్పుడూ బాధపడను!"

ఈ చివరి బాణం, నేరుగా వైదేహికి గుచ్చుకుంది. ఆమె తలిదండ్రులకు నలుగు రాడపిల్లలు. ఒక్కడే కొడుకు. రెండోదైన వైదేహి, ప్రేమలోపడి, కులాంతర వివాహం చేసుకుని, వాళ్ళ కుటుంబానికి చిచ్చు పెట్టింది. అసలే అతి ఆచారాలతో బ్రమ్గే కుటుంబం కావటంవల్ల, మిగతా ఇద్దరాడపిల్లలకూ పెళ్ళిళ్ళు కావటం సమస్యేపోయింది. ఆ ఒక్క "మగబిడ్డ" అతిగారాబంగా పెరిగి, వెధవలా తయారై అమ్మ నాన్నలకు తల కొరివిలా తయారయ్యాడు....ఈ వివరాలన్నీ వైదేహి ఇక్కడి కొచ్చిన కొత్తల్లో ఇతరుల కబుర్లే మోసుకురావటం "హాబీ" గాగల మీనాక్షి చెప్పింది.

వైదేహి ముఖం మాడ్చుకుంది. ఆ పేరంటం ఇక ఆ్డే సంభాషణలు లేకుండానే ముగిసింది. ఆ తర్వాత ఇంటికివచ్చే పిల్లల సంభాషణ ద్వారా జయలక్ష్మికి తెలిసింది "ఆ జయలక్ష్మిగారికి చాలా తల పొగరు. అయిందానికీ కానిదానికీ కాలికి కత్తి కట్టుక వస్తుంది." అని వైదేహి ప్రచారం చేస్తోందట!"

జయలక్ష్మి నవ్వుతుంది. తనను అనవసరంగా రెచ్చగొట్టి, మాటలతో హింసించే కుసంస్కారులకు సరైన సమాధానం చెప్పటమే "తల పొగరు" అయితే.... పొగరు జన్మజన్మలకూ తన కుండాలని కోరుకొంది.

ప్రతిరోజూ సాయంత్ర మయ్యేసరికి ఆ వీధిలోని పిల్లలందరూ జయలక్ష్మిగారి ఇంటి ఆవరణలోకి వచ్చి ఆడుకుంటారు. ఆ ఇల్లు వీధి చివరగా వుండటమూ, చుట్టూరా ఎక్కువగా ఖాళీ స్థలం వుండటం ఒక్కటే కాదు కారణం. జయలక్ష్మి వారం దరిపట్ల చూపే ఆదరణ. పిల్లలకోసం ప్రత్యేకం ఇనుప గొలుసుల ఉయ్యాల వేయించిది. ఉయ్యాల చుట్టూరా మెత్తని ఇసుక పోయించింది. పిల్లలెవరేనా పడినా దెబ్బ తగలకుండా పిప్పరమెంట్లో, బిస్కెట్ ముక్కలో, జంతికలో, చేగోడీలో, ఏవో ఒకటి తల కొకటి పెడుతూ

ఖబుర్లు చెబుతుంటుంది వాళ్ళతో "అత్తా", 'పిన్నీ," అంటూ అందరు పిల్లలూ హుషారుగా వుస్తారు. ఇళ్ళల్లో జారికి "వెధవా అల్లరి చేస్తే చంపేస్తాను. బట్టలు మాప్పుకొంటే ఛావ కొడతాను!" వగైరా ధీవెనలే ఎదురౌతాయి ఎక్కువగా.

మొన్ననో రోజు పనిమనిషి సుబ్బులు కూతురు నాలుగేళ్ళది, తనూ ఉయ్యాల ఎక్కి ఊగాలని వస్తే, లెక్చరరుగారబ్బాయి రఘు నాలుగు తగిలించాడు. ఇంట్లో పని చేసుకుంటున్న జయలక్ష్మి ఏడుపువిని పరుగెత్తుకువచ్చి "ఏమిటంది?"

"చూడత్తా! ఈ మురికిపిల్ల ఉయ్యాల ఎక్కుతానంటోంది. పనివాళ్ళ పిల్ల ఎక్కడేనా ఉయ్యాలమీద కూర్చోవచ్చా?" ఆరిందలా చేతులు తిప్పుతూ చెప్పాడు రఘు. ఫక్కున నవ్వింది జయలక్ష్మి వాడి మాటలకు. అంతలోనే గంభీరంగా మారిపోయింది. "తప్పురా రఘూ! అలా అనకూడదు. పనివాళ్ళ పిల్లయినా అదీ పసిపిల్లేకదూ? నీలాగే దానికీ ఉయ్యాల ఊగాలని వుండదూ? రావే లక్ష్మి! నే ఎక్కిస్తారా!" అని ఆ పిల్లని ఉయ్యాల మీద కూర్చోబెట్టి చూపించింది.

వారంరోజులు రఘు ఇటుకేసి రాలేదు. తర్వాత ఓ రోజు వాడు ఒంటరిగా [illegible] ఆవరణలో తచ్చాడుతుంటే, జయలక్ష్మి దగ్గరకు పిలిచి అడిగింది.

"ఏరా రఘూ! రావటంలేదు?" అని.

వాడు బెదురుతూ చెప్పాడు "మా అమ్మ వెళ్ళొద్దంది!".

"ఎందుకూ?" ఆశ్చర్యంగా అడిగింది.

"నువ్వు మంచిదానివి కావుట!" అమాయకంగా అన్నాడు వాడు. చటుక్కున వాణ్ణి దగ్గరకు లాక్కుని ఒడిలో కూర్చోబెట్టుకొని క్రాపుసరిచేస్తూ నవ్వింది జయలక్ష్మి "ఎందుకుట?"

"మురికి వెధవలని నెత్తికెక్కించుకుంటావుట. మరారోజు నన్ను కొప్పడి, పనిపిల్ల లక్ష్మిని ఉయ్యాలమీద కూర్చోపెట్టలేదూ?" బుంగమూతి పెట్టుకున్నాడు వాడు.

సంగతి బోధపడింది జయలక్ష్మికి. రఘు తల్లి తను, కేవలం తను పనిపిల్లను ఉయ్యాల మీద కూర్చోబెట్టి నందువల్లే, మురికి అయిందన్న ఆలోచనతో రఘును వెళ్ళవద్దనలేదు! అంతకు మించిన స్వార్థమేదో ఆమెలో వుంది. రఘు ఒక్కడే తనకు ప్రీతిపాత్రుడు కావాలి. వాడొక్కడికే తను బిస్కట్లూ, తినుబండారాలూ పెట్టాలి. వాడికి మాత్రమే ఇక్కడ ప్రత్యేక స్థానం వుండాలి. ఇదెక్కడి స్వార్థం? ఇదెక్కడ ప్రారంభమౌతోంది?


చాలామంది స్త్రీలను చూసింది తను. కొడుక్కు పెట్టిన తినుబండారం మనవడికి పెట్టరు! అక్కడ భేదభావమే! కూతురి బిడ్డలకు ఒకరకంగా కొడుకు బిడ్డలకు ఒక రకంగా పెడతారు! ఒకే స్త్రీ అంతరం

గంలోని ప్రేమలో ఇన్ని మినహాయిం పులు! ప్రేమ పంచి ఇవ్వటంలో యిన్ని పక్షపాతాలు. ఎందుకని? ఏమో!

తనకెందుకో పిల్లలందరూ, ఎవరిపిల్ల లయినా సరే, లక్షాధికారి అనంతంగారి అమ్మాయి అయినా, పనిమనిషి అప్ప లమ్మ కూతురు రామి అయినా....వాళ్ళ చిలిపి చేష్టలు ఒక్కలానే కనిపిస్తున్నాయి కాకుంటే తొడిగే డ్రెస్సులూ, మాట్లాడే భాషా కాస్త తేడాగా వుంటాయంతే!

ఈ వీధిలోని స్త్రీలంతా వస్తారు. ' మీకు టెయిలరింగ్ చాలా బాగా వచ్చని విన్నాం....మొన్ననో టెయిలర్ వెధవ కిస్తే మా రవిగాడి జుబ్బా నాశనం చేసు కొచ్చాడు. ఏమనుకోకపోతే, వాడి ఆది చొక్కా పంపిస్తాను. చొక్కా గుడ్డ పంపి స్తాను. కాస్త కుట్టి పెడుదురూ. ఈసారి మీరు కుట్టిన చొక్కానే ఆదికిస్తాము!" అంటూ ఒకామె, "గౌను మీద ఎంబ్రా యిడరీ కావాలంటోంది పాప....నాకు రాదు....మీరు కాస్త వేసివ్వగలరూ?" అంటూ మరొకామె....అస్తమానం వాళ్ళ పిల్లల బట్టలు కుట్టటంతోనే సరిపోతోంది తనకు!

"నీకెందుకీ బాధ్యతలన్నీ జయా! ఓ టెయిలరింగ్ షాప్ ఓపెన్ చేసినా, నీకా వలసినంత డబ్బు వస్తుందిలా అయితే!" అంటూ మందలిస్తుంటారు గోపాలరావు. తనకేమిటో ఆ చిన్న చిన్న జుబ్బాలూ, గౌన్లూ కుడుతుంటే, ఏదో తృప్తి....ఆ



తృప్తి మాటున.. హృదయపు అట్టడుగు పొరల్లో వున్న చిన్న అసంతృప్తి అణ గారి పోతుంటుంది.

* * *

"ఏమిటి జయా! ఆలోచిస్తున్నావు? ఓ మహానాయకుడు చనిపోయినట్లు తెలి సింది. కాలేజికి శలవు డిక్లేర్ చేసి వచ్చే శాను!" దగ్గరగా వినిపించిన భర్త మాట లతో త్రుళ్ళిపడింది జయలక్ష్మి. ఆమెఆలో చనలు ఎక్కడి వక్కడ ఎగిరిపోయాయి. బిలబిలమంటూ పిల్లలెవరో ఆవరణలోకి పరుగెత్తుకు వచ్చారు.

* * *

పదిరోజుల తర్వాత, జయలక్ష్మి గోపాల రావు, విజయవాడకు బయల్దేరారు! జయ లక్ష్మి సూటుకేసుతోబాటు, "డిక్" లో పెట్టిస్తున్న సరంజామా చూచి నిర్ఘాంత పోయాడు గోపాలరావు. రెండు పెద్ద డబ్బాలు, రెండు పెద్ద స్టీలు కారీయర్లూ, ఒక ప్లాస్టిక్ వైర్ బుట్ట (సీలువేసి!)

"ఏకంగా మన సంసారం విజయ వాడలో. మీ పుట్టింటికి మార్పిస్తున్నా వేమిటి జయా!" అన్నాడు గోపాలరావు.

"ఊహూ! పెళ్ళికి మా అక్కయ్య పిల్లలు చెల్లాయిల పిల్లలూ ..యింకా ఇంకా చాలా మంది పిల్లలొస్తారు వాళ్ళ కోసం మురుకులూ వేగొడీలూ ఏవేవోలెండి కాసిన్ని చేసిపట్టు కొస్తు న్నాను!"

గోపాలరావు జాలిగా ఆమెకేసిచూశాడు ఈ నాలుగు రోజులుగా.. .తను కాలేజికి వెళ్ళిన టైంలో, అవన్నీ చేస్తూ .ఎంత శ్రమపడిపోయిందో ఈ మనిషి, అన్న భావంతో ఆయన గుండె ఆర్ద్రమైపోయింది

పెళ్ళింట్లో తినుబండరాలు వుండవా? కానీ తన చేతులతో ఏధో చేసిపెట్టాలన్న తాపత్రయం అంతే!

"ఊ! నీ చాదస్తం పద పద కారెక్కు. టైమయి పోతోంది. అన్నాడు అలసి పోయినట్లున్న ఆమె కేసి చూస్తూ.

పెళ్ళిల్లు ఎటు చూసినా కోలాహలంగా వుంది. పిల్లలకైతే అదో తిరణాల! ఇళ్ళ దగ్గర తలిదండ్రుల భయానికి, కట్టిపడేసిన ట్లుండే పిల్లలందరికీ స్వేచ్ఛలభించింది.

"ఏమిటే జయా! నీచుట్టూరా చిన్న సైజు "కాకా హోటల్" సృష్టించినట్లు న్నావ్! పిల్లవెధవలంతా తెగ తినేస్తు న్నారు!" అంటూ జలయక్ష్మి అన్నయ్య మోహనరావు అంటుంటే.

"పోన్లెండి! వదినగారి పుణ్యమాని.... పిల్లను నా వెంటపడి వేధించకుండా వున్నారు అంతే చాలు ." అంటోంది వదిన సీత.

"చూడు జయా! నాకు తీరి చావలేదు. ఈ పిల్లకి కొస్త రెండు జడలు వెయ్యి. ఆ చేత్తోనే దాని రిబ్బన్లు కొస్త సబ్బు పెట్టి ఆరేస్తావుకదూ? అదుగో ఆ పెద్ద వెధవలాగు బొత్తాములు తెంచేసు

కున్నాడు. అవి కాస్త కుట్టిపెట్టు" అలా చెల్లాయిళ్లూ, అక్కలూ, పిన్నికూతుళ్ళూ, పురమాయిస్తుంటే.

"అత్తా! నాకు పూలజడ కుట్టవూ? పిన్నీ ఈ స్కర్ట్ హుక్ సరిగా పెట్టవూ! అత్తా! నా కాకలేస్తోంది. ఏదైనా పెట్టవూ?" అంటూ పిల్లమూక చుట్టుకున్నారు.

జయలక్ష్మికి ఊపిరి సలపటంలేదు .. పదింట్లో ఏ వేడుక జరుగుతోందో ఆమె కసలే అంతుబట్టటంలేదు ."దాని పూల జడముందు కుట్టావా?" అని ఓ పాప బుంగమూతి పెడితే, దాన్ని ఓదార్చేసరికి మరో చిన్న వెధవ అలక.

పిల్లలందరికీ అన్నీ అమర్చి, అలస టగా అలా వెనక్కువాలి పడుకుంది జయ లక్ష్మి. ఆ అలసట ఆమెకు బాధాకరంగా లేదు ఎప్పుడు పట్టిందో చిన్నకునుకు పట్టింది . ఆ కునుకులోనే ఉలిక్కి పడి నట్లు లేచింది జయలక్ష్మి. దగ్గరగా గుస గుసలు.

"ఒరేయ్ రాజూ! గుట్టుగా, ఇక్కడే తినేసెయ్! వాళ్ళెవరికీ చూపించకు.... అందరూ కావాలంటారు. మీ ద్దొడ్డమ్మ పిల్లలైతే మరీనూ. వెధవలు ... తెగ తింటారు."

నిర్ఘాంతపోయింది జయలక్ష్మి. తన చెల్లెలు హేమలత. ఆమెకొడుకు రాజుకు చాటుగా "బాదుషా" తినిపిస్తోంది.

"మీ దొడ్డమ్మ" అంటే ఎవరు? స్వంత అక్కయ్య. స్వంత అక్క పిల్లలు. పిల్లలుకారా? వాళ్ళనీ పిల్చి పెడితే ఏం పోయిందీ?

"తలోస్సీ తలా ఒకటి ఇవ్వరాదుటే హేమా?" అంది ఆవులిస్తూ. హేమ క్షణ కాలం తత్తరపోయింది. తనను తను సంబాళించుకుంటూ నవ్వేసింది "నువ్వు మేలుకొనే వున్నావుటే అక్కయ్యా! ఈ రాజుగాడుగోల చేస్తుంటే పెడు తున్నాను. పదిమంది పిల్లలూ పడే తిన్నా రంటే, ఇక డిన్నర్‌కు ఏం మిగులు తాయి?" అంది.

"అందుకని చాటుగా నీ కొడుక్కు ఒక్కడికే తినబెడుతున్నావా? డిన్నర్‌కు తగ్గేంత కక్కుర్తిగా టిఫిన్స్ ఎప్పుడూ చేయించరు అమ్మా, నాన్న, అన్నయ్యా!"

---

❋ డాక్టరు : చెప్పడానికి నాకొంచెం ఇబ్బందిగానే ఉందను కోండి గాని, మీరిచ్చిన చెక్కు తిరిగి వచ్చింది.

రోగి : చాలా విచిత్రంగా ఉందే! నా జబ్బు కూడా అలాగే తిరిగొచ్చిందండి !

"పోన్లే! నేనే చెడ్డదాన్ని! నా బిడ్డకు ఒక్క "బాదుషా" పెట్టుకున్నాననే కాదూ నీ ఏడుపంతా?" అక్కసుగా అరిచింది హేమలత.

"అది కాదే హేమా !" ఏదో చెప్పబోయిన జయలక్ష్మి మాటలకు అడ్డొస్తూ వెర్రిగా అరిచింది హేమలత.

"ఏది కాదు? కని పెంచేవాళ్ళకి తెలుస్తుంది కడుపుతీపి. రాజుగాడు ఏ స్వీటూ తినడు. ఇదొక్కటే తింటాడు. అందుకని కాస్తంత పెడుతుంటే చూడలేకపోయావు. పొద్దున్న వాడిలాగు బొత్తాములు కాస్త కుట్టిపెట్టమంటే .... అందరు పిల్లలకూ అన్నిపనులూ చేశాక. చివరగా వాడు ఏడుస్తుంటే కుట్టిపెట్టావు! నీ గుణం నాకు కొత్తా ఏమిటి? అందుకే దేవుడు నీకు బిడ్డల్నివ్వలేదు! ఇంకా నయం! మా రాజును! నీకు పెంచుకోవటానికివ్వమని బావగారు అడిగారు నిన్న! వాడి గొంతుక కోశానుకాదు" ఇంకా ఏదేదో అరుస్తూ, రాజు తింటున్న స్వీటు గబుక్కున లాక్కుని జయలక్ష్మి ముందుకు విసిరి పారేసి, ఏడవబోయిన వాణ్ని ఒకటి తగిలించి, మరీ లాక్కు వెళ్ళింది హేమలత.

ప్రాన్పడి నిల్చుండిపోయింది జయలక్ష్మి. తన ఉద్దేశ్యం వాడికి పెట్టవద్దని కాదు ఒకవేళ మిగతా పిల్లలు అడిగినా పెట్టవచ్చుగదా, అలా చాటుగా ఎందుకు పెట్టడం అన్నదే! హేమ ఎంత అపార్థం చేసుకుంది.

మెల్లిగా వంట పందిరివేపు నడిచింది జయలక్ష్మి . .అక్కడ వంటవాళ్ళొకవేపు హడావుడిగా తిరుగుతుంటే, ఓ వంటావిడ చిన్నపిల్లలకు మళ్ళీ మళ్ళీ అన్నాలు పెట్టాల్సి వచ్చిందని విసుక్కుంటోంది.

జయలక్ష్మి అక్క రాజ్యలక్ష్మి తన పిల్లలకూ, అన్నయ్యపిల్లలకూ అన్నాలు పెట్టిస్తోంది. హాల్లో ఓ వారగా దూరపు బంధువులూ, కాస్త జరుగుబాటు తక్కువగాగలవారూ, వారి పిల్లలూ బిక్కు బిక్కుమంటూ కూర్చుని వున్నారు. వాళ్ళపిల్లలు "ఆకళ్ళో," అంటున్నారు.

వంట పందిట్లో పెత్తనమంతా రాజ్యలక్ష్మిదే!

"ఆ పిల్లలకూ అన్నం పెట్టించండి మామ్మగారూ! పెద్ద వాళ్ళ బంతివరకూ వాళ్ళు ఆగ గలరా?" అంది జయలక్ష్మి, జాలిగా వున్న ఆ బిడ్డల మొహాలు చూస్తుంటే ఆమెకు కడుపులో కెలికినట్లయ్యింది.

ఆ దూరపు బంధువు ఆ పెద్దావిడ... "పెట్టిద్దామంటే అక్కడ ఖాళీలేదని చెప్పిందమ్మా" అంది మనమళ్ళనూ. మనవరాళ్ళనీ చుట్టూరా కూర్చోపెట్టుకుని.

"ఎంత ఖాళీ కావాలి! రండ్రా నే పెట్టి

ప్తాను!" అంటూ వాళ్ళని వెనక వేసుకు వచ్చింది జయలక్ష్మి వంట పందిరిలోకి.

"వీళ్ళకూ అన్నాలు పెట్టించక్కర్లేదా!" అంది రాజ్యలక్ష్మితో రాజ్యలక్ష్మి ముఖం చిట్లించింది.

"ఇక నాకిదే పనికే జయా! కాస్పేపు. పెళ్ళి జరిగే చోటికి పోనక్కర్లా? ఈ వెధవ మూకకు తిండిపెట్టడమేనా నా డ్యూటీ? కాకున్నా. ఎక్కడెక్కడి సంతునూ వేసుకొస్తావు. వాళ్ళకిప్పుడేం తొందర ఇందాకేగా ఉప్మాలు మెక్కారు!"

"మన పిల్లలూ మెక్కారుగా ఉప్మాలూ స్వీట్సూ, పళ్ళూ, పాలూ!" జయలక్ష్మి కోపంగా అరిచింది.

రాజ్యలక్ష్మి ఒక్కసారిగా రెచ్చిపోయింది "మన పిల్లలకూ వాళ్ళకూ పోటీ ఏమిటి? వాళ్ళిళ్ళల్లో వాళ్ళిలాగే టైం ప్రకారం తింటున్నారా? అసలు నీతో వాదనేమిటి? నాకు ఓపికలేదు వంటావిడ కూడా ఓపికలేదు కాకున్నా గొడ్రాలికేం తెలుసు బిడ్డ నొప్పులని . మా పిల్లల పద్ధతులు నీకెలా తెలుస్తాయి?" అంటూనే తన పిల్లలకు చేతులూ, మూతులూ కడగటానికి వెళ్ళిపోయింది.

జయలక్ష్మికి చివుక్కు మనిపించినా వెంటనే నవ్వు ముంచుక వచ్చింది తను గొడ్రాలే తనకు బిడ్డ నొప్పులు తెలీవు అదొక్కటే తనను ఎత్తి పొడిచేందుకు అందరూ ఉపయోగించుకొనే ఆయుధం....కానీ, పిల్లలందరికీ ఆకలీ, అల్లరి బాధా, సంతోషమూ ఒకటేనని తనకు తెలుసు.

"రండర్రా!" అంది ఆ పిల్లలవేపు చూచి జయలక్షి. వంటావిడ గొణగటం ప్రారంభించింది సందు చూచుకొని, జయలక్ష్మి కసురుకుంది "మీ రిక్కడ వున్నది అన్నాలు వడ్డించడానికే నని మర్చిపోకండి . !" ఇక వంటావిడ నోరెత్త



లేదు. అందాకా, ఇక ఈ పూటకు తిండి ప్రాప్తి లేదని సరిపెట్టుకున్న మామ్మగారు కూడా పిల్లల పక్కన వచ్చి కూర్చుంది. పిల్లలు రాజ్యలక్ష్మి కసుర్లతో బెదిరి పోయి వున్నారేమో బెరుగ్గానే కూర్చున్నారు. దగ్గరుండి తినిపించింది జయలక్ష్మి!

"నీ కడుపు చల్లగా పిల్లలకు వేళ కింత తిండి పెట్టించావు! అంతే చాలు తల్లీ!" అంటూ పిల్లల్ని తీసుక వెళ్ళి పోయింది మామ్మగారు.

"పెళ్ళయిపోయిందిగా! ఇక హైదరాబాదు వెడదామా?" అన్నాడు గోపాలరావు ఆ సాయంత్రం జయలక్ష్మితో.

"వద్దు! మన ఊరికే వెళ్ళిపోదాం." అంది జయలక్ష్మి.

"అనాధ శరణాలయంలో "గోపాలరావు మాటలు పూర్తిగాక ముందే దృఢంగా అంది జయలక్ష్మి "ఒద్దు ప్రస్తుతం నాకా ఆలోచనే లేదు."

"ఏం? పోనీ మీ అక్కచెల్లెళ్ళ బిడ్డలలో ఎవరినేనా తీసుకుందామని ఉందా?" అన్నాడు మళ్ళీ.

"ఊహూ(!" ఇందాకా దోలాందోళితంగా వున్న నా మనసు ఓ నిశ్చితాభిప్రాయానికి వచ్చేలా చేశారు వాళ్ళంతా— ఈ పెళ్ళి పుణ్యమాని."

"అదేమిటి?" విస్మయంగా అడిగాడు గోపాలరావు.

తన అనుభవాలూ, ఆలోచనలూ అన్నీ చెప్పింది జయలక్ష్మి....గోపాలరావు సాలోచనగా నవ్వాడు.

"అవును జయా! నువ్వు తల్లివి కాలేదు కాబట్టి, నీ కివన్నీ కొత్తగా, వింతగా వున్నాయి. ప్రతి తల్లీ అంతే! మనిషి ఒక చేతిలోని ఒకవేలికీ, మరోవేలికీ పోలిక వుందేమో చూడు! పరాయి బిడ్డల వరకూ ఎందుకు? చాలా మంది తలిదండ్రులుతమ స్వంత బిడ్డలలోనే తరతమ భేదాలు పాటిస్తారు! వారిప్రేమ హెచ్చు తగ్గులుగా ప్రవహిస్తుంటుంది

డబ్బుగల కొడుకు మీద ఒక రకంగా డబ్బులేని కూతురు మీద ఇంకోరకంగా, దగ్గరున్న కొడుకును ఓ రకంగా, దూరంగా వున్న కొడుకును మరోరకంగా అర్భకుడైన బిడ్డను మరోరకంగా ఇలా కన్నతల్లి ప్రేమలోనే హెచ్చుతగ్గులు తప్పనిసరిగా వుంటాయి కనుగీటువార తేడా వుంటూనే వుంటుంది.

అయితే, పిడికిలి బిగించి వున్నపుడు గుంభనంగా వుండే చెయ్యిలానే అసమానత తెలియని వేళ్ళలానే తల్లి ప్రేమ బిడ్డలందరిమీదా సమంగా వున్నట్లు పైకి కనిపిస్తుందంతే! పిడికిలి విడదీసినపుడు చేతివేళ్ళలా, అంతరంగంలో ప్రవర్తనలో మాత్రం వేరు దాన్ని స్వార్థమను, పక్షపాతమను, తల్లిప్రేమ

అను మరేదేనా అను ఇది ఎంతకాదన్నా, ఏ తల్లి కాతల్లి ఎంతగింజుకున్నా తనను తానెంత సమర్ధించుకున్నా యుగ యుగాలుగా వుండేదే. స్వంత బిడ్డల విషయంలోనే బేధభావమున్నపుడు వేలు ఎడమయిన బిడ్డలమీద పరిపూర్ణమైన ప్రేమానురాగాలు ఎలా వర్షించగలదు స్త్రీ? రేపు నువ్వయినా తల్లివయితే అంతే! అది సృష్టి రహస్యం!" మనసులో రేఖా మాత్రంగా వున్న అనుమానాలకూ, ప్రశ్నలకూ జవాబు దొరికినట్లయ్యింది జయలక్ష్మికి. ఒద్దు ఒద్దు. అలాటి స్వార్థం తనకు ఒద్దు. తనిలాగే వుండిపోవాలి తను తల్లికాకూడదు.

ఏ బిడ్డనయినా పెంచుకోవడం మొదలెట్టినా అంతే! "నా స్వంతం" అన్న స్వార్థం, మమకారం మొదలవుతాయి ఆ బిడ్డతోపాటు! ఇక ఈ విస్తృతమైన ప్రేమ ఎగిరిపోతుంది. తనూ అక్కయ్యలా చెల్లాయిలా, రఘు తల్లి రమలా ఇతరబిడ్డల ఆకలిగానీ, వారి అనుభూతులుగానీ అర్ధంచేసుకోలేని అంధురాలిగా తయారౌతుంది. తనలోని మాతృప్రేమ ఒక్కబిడ్డకే పరిమితమై లక్కడితో అంతమౌతుంది.

తనలోని ఈ మాతృప్రేమ పుష్పక విమానంలా అందరు పిల్లలకూ చోటివ్వాలి. ఏ ఒక్క బిడ్డకోకాదు తను ఏ ఒక్క బిడ్డకూ తల్లి కాకూడదు. ఈ జన్మకేకాదు జన్మజన్మలకూ.

గొడ్రాలన్న దెప్పులుపడినా ఫర్వాలేదు. అందరు పిల్లలకూ తల్లిగానే వుండిపోవాలి.

"ఏమిటి జయా! నీ అభిప్రాయం చెప్పావు కావేం?" అన్నారు తిరిగి గోపాలరావు

"చెప్పటానికేముంది! నేనెవర్నీ పెంచుకోను నాకు పిల్లల్లూ వద్దు ఇలాగే గొడ్రాలిగా వుండిపోతాను హాయిగా! పదండి సామాను సర్ది పదినిముషాల్లో తయారై వస్తాను. డ్రైవర్ని కారు రెడీ చేయమనండి" అంది జయలక్ష్మి. ఆమె కళ్ళల్లో ఎన్నడూ చూడని వెలుగు సంతృప్తి చూశాడు గోపాలరావా క్షణంలో.